క్లుప్తంగా

ఆర్థికసాయం అందజేత



ఆర్థికసాయం అందజేస్తున్న నాయకులు

నేరేడుచర్ల : నేరేడుచర్ల మున్సిపాలిటీలోని శివాజీనగర్‌కు చెందిన ఇంజమూరి చంద్రయ్య ఇటీవల మృతి చెందాడు. ఆదివారం మత్స్య శాఖ అధ్యక్షుడు యామిని వీరయ్యతో పాటు సభ్యులు బాధిత కుటుంబాన్ని పరామర్శించి రూ.10వేల ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ రణపంగ నాగయ్య, నందిపాటి నర్సింహ, కాసాని సైదులు, ఇంజమూరి సైదులు, ఇంజమూరి శ్రీను, వడ్డెగాని సైదులు తదితరులున్నారు.

కొండా లక్ష్మణ్ బాపూజీకి నివాళి



బాపూజీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న పద్మశాలీ సంఘం నాయకులు

నేరేడుచర్ల : నేరేడుచర్లలో ఆదివారం ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో పద్మశాలీ సంఘం హుజూర్‌నగర్ నియోజకవర్గ అధ్యక్షుడు గుర్రం మార్కండేయులు, మండల అధ్యక్షుడు పిల్లలమర్రి పుల్లారావు, మాజీ జెడ్పీటీసీ ముషం నర్సింహ, బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాల ధనుంజయనాయుడు, ఆకారపు వెంకటేశ్వర్లు, బొడ్డుపల్లి సుందరయ్య, నాగేశ్వర్‌రావు, వీరయ్య, లక్ష్మయ్య, చంద్రయ్య, వెంకట్, నాగయ్య, నర్సింహ, సోమశేఖర్, చంద్రయ్య, ఉపేందర్, శివ, బాలకృష్ణ, తదితరులున్నారు.

కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీ

నేరేడుచర్ల : నేరేడుచర్ల పట్టణం, మండలానికి చెందిన లబ్ధిదారులకు మంజూరైన కల్యాణలక్ష్మి షాదీముబారక్ చెక్కులను ఆదివారం స్థానికంగా తహసీల్దార్ సురిగి సైదులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ బచ్చలకూరి ప్రకాశ్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు నూకల సందీప్‌రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తాళ్ల సురేష్‌రెడ్డి, రణపంగ నాగయ్య, పాల్వాయి కృష్ణమూర్తి, రామకృష్ణారెడ్డి, చంద్రమ్మ, రామకృష్ణ తదితరులున్నారు.

వెలిదండలో 24నుంచి రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలు

గరిడేపల్లి: దసరా పండుగ నేపథ్యంలో గరిడేపల్లి మండల పరిధిలోని వెలిదండ గ్రామంలో ఈ నెల 24 నుంచి 30 వరకు యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.
ఈమేరకు ఆదివారం మంత్రి ఉత్తమ కుమార్‌రెడ్డికి ఆహ్వానపత్రం అందజేశారు. వెలిదండ జెడ్పీ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో నిర్వహించే ఈ పోటీలకు ఎంట్రీ ఫీజు రూ.500గా నిర్ణయించినట్లు చెప్పారు. ప్రథమ బహుమతి రూ.25వేలు, ద్వితీయ బహుమతి రూ.20వేలు, తృతీయ బహుమతి రూ. 15వేలు, నాలుగో బహుమతి రూ.10వేలు ప్రకటించినట్లు పేర్కొన్నారు.

26న ర్యాలీ

హుజూర్‌నగర్ : లంబాడీ సామాజిక వర్గంపై చేస్తున్న విష ప్రచారాన్ని ఖండిస్తూ నియోజకవర్గవ్యాప్తంగా ఈ నెల 26న ర్యాలీ నిర్వహించనున్నట్లు లంబాడీ జేఏసీ ముఖ్య నాయకులు తెలిపారు. ఆదివారం హుజూర్‌నగర్‌లోని టౌన్ హాల్‌లో లంబాడీ జేఏసీ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎస్టీ జాబితా నుంచి లంబాడీ వారిని తీసివేయాలని అనడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. సమావేశంలో నవీన్ నాయక్, నగేష్ రాథోడ్, రవి, కృష్ణ, వెంకట్రాం, నాగరాజు, తులసిరామ్ నాయక్, రాజు, బాలు, చందు, నరసింహ పాల్గొన్నారు.

సుప్రీంకోర్టులో వేసిన పిటిషన్‌ను ఉపసంహరించుకోవాలి

ఎస్టీ తెగ నుంచి లంబాడీలను తొలగించాలని సుప్రీంకోర్టులో వేసిన పిటిషన్‌ను తక్షణమే ఉపసంహరించుకోవాలని ఎల్‌హెచ్‌పీఎస్ జిల్లా అధ్యక్షుడు నాగు నాయక్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.

ఉపాధ్యాయులకు పూర్వ విద్యార్థుల సన్మానం



ఉపాధ్యాయులను సన్మానిస్తున్న పూర్వ విద్యార్థులు

మునగాల: గతంలో మునగాల మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో విధులు నిర్వర్తించి బదిలీపై వెళ్లి ఇటీవల జిల్లాస్థాయిలో ఉత్తమ అవార్డులు సాధించిన రాజుల లక్ష్మీనారాయణ, పీర్‌సాహెబ్‌లను ఆదివారం పూర్వ విద్యార్థులు సన్మానించారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు మధు, సంపత్, సందీప్, అనూష, శాలిని పాల్గొన్నారు.

బతుకమ్మ సంబురం

కోదాడ, హుజూర్‌నగర్ నియోజకవర్గాల వ్యాప్తంగా ఆదివారం ఎంగిలి పువ్వు బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. ఈసందర్భంగా మహిళలు, యువతులు రకరకాల పూలతో బతుకమ్మలు పేర్చి వాటిని ఒక్క చోట చేర్చి బతుకమ్మ ఆడారు.
– సాక్షి నెట్‌వర్క్



మోతె: రావిపహాడ్‌లో బతుకమ్మ వేడుకలు



నేరేడుచర్ల : విజయదుర్గ ఆలయంలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు



కోదాడ రూరల్ : గోపిరెడ్డినగర్‌లో..



మేళ్లచెరువు : ఐడియల్ హైస్కూల్‌లో..



గరిడేపల్లి మండల కేంద్రంలో..



కోదాడ : బతుకమ్మలతో మహిళలు, యువతులు



హుజూర్‌నగర్ : ఐదో వార్డులో బతుకమ్మ ఆడుతున్న మహిళలు



నడిగూడెం : శ్రీ కోదండరామాలయంలో..



గరిడేపల్లి: పొనుగోడులో బతుకమ్మ సంబరాలు



చిలుకూరు : బతుకమ్మ ఆడుతున్న మహిళలు



కోదాడ : పట్టణ పరిధిలోని బాలాజీనగర్‌లో..



కోదాడ : బతుకమ్మ ఆడుతున్న మహిళలు



హుజూర్‌నగర్ : మూడో వార్డులో బతుకమ్మ వేడుకలు



కోదాడ రూరల్ : గుడిబండ గ్రామంలో..

భగవద్గీత జ్ఞానం అందిస్తుంది



ప్రసంగిస్తున్న ప్రభూజీ హృషికేశ దాస్

హుజూర్‌నగర్ : హుజూర్‌నగర్‌లోని కన్యకా పరమేశ్వరి అమ్మవారి సత్రంలో ఆదివారం భగవద్గీత సత్సంగం నిర్వహించారు. ఈ సందర్భంగా హైదరాబాద్ ఇస్కాన్ టెంపుల్ భగవద్గీత ప్రచారకులు ప్రభూజీ హృషికేశ దాస్ మాట్లాడుతూ.. అజ్ఞానం మనకు భగవంతుని ఉనికి తెలియకుండా చేస్తుందని, భగవద్గీత మనకు జ్ఞానం అందిస్తుందని తెలిపారు. సమస్త సృష్టిని పరిపాలించేది శ్రీ కృష్ణుడని ఆయన శరణు తీసుకొని సరైన మార్గంలో నడవడం అన్నింటికంటే ఉత్తమమైనదన్నారు. అనంతరం మహిళలచే లలితా పారాయణం నిర్వహించారు. కార్యక్రమంలో ప్రసాదం దాతలు ముక్కా పద్మావతి, సుధాకర్ రావు, నిర్వాహకులు శ్రీమన్నారాయణ, సుధాకర్, చంద్రశేఖర్, రాధ, సతీష్, నాని, శ్రీనివాసరావు, ఆంజనేయులు, రాధాకృష్ణ, వెంకట్ నారాయణ, గోపీచంద్, శ్రీరాములు, సుజాత, నాగలక్ష్మి, గాయత్రి, శ్రీదేవి, పూజ, సంధ్యారాణి, పద్మ, లత, సుగుణ పాల్గొన్నారు.

మహా అన్నదానం



హుజూర్‌నగర్ : అన్నదానం చేస్తున్న వాసవి క్లబ్, వాసవి వనిత లెజెండ్ క్లబ్ సభ్యులు

నేరేడుచర్ల : శ్రీవాసవి కన్యకాపరమేశ్వరీ సేవా కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం మహాలయ అమావాస్య సందర్భంగా నేరేడుచర్లలో నిరుపేదలకు మహాఅన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అదే విధంగా గంజి సోమయ్యకు ఊట్కూరి నటరాజ్ ఆధ్వర్యంలో రెండు నెలలకు సరిపడా నిత్యావసర సరుకులు అందజేశారు. కార్యక్రమంలో ఉప్పుల పుల్లయ్య, పాలిశెట్టి వెంకటేశ్వర్లు, జులూరి అశోక్, బోనగిరి అంజయ్య, పోతుగంటి సత్యనారాయణ, నీలా శ్రీనివాస్, గుండా సత్యనారాయణ, మాశెట్టి సైదయ్య, వెంకటేశ్వర్లు, రాము, గోపాలకృష్ణ, రామ్మూర్తి, సురేష్, శ్రీనివాస్ తదితరులున్నారు.
హుజూర్‌నగర్ : హుజూర్‌నగర్ వాసవి క్లబ్, వాసవి వనిత లెజెండ్ క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం హుజూర్‌నగర్ పట్టణంలో అమావాస్యను పురస్కరించుకుని అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో ఆయా క్లబ్‌ల పాలకవర్గ సభ్యులు పాపారావు, వెంకటేశ్వర్లు, ఝాన్సీరాణి, ప్రవళిక హరీష్, గోపాలరావు, సుశీల, లక్ష్మీనరసింహరావు, నరసింహరావు, రాం నరేష్, నాగేశ్వరరావు, శ్రీనివాసరావు, సతీష్, స్వామి, గోపి, చిరంజీవి పాల్గొన్నారు.

దేవీ నవరాత్రి ఉత్సవాలకు సిద్ధం



కోదాడ: కనకదుర్గ అమ్మవారి విగ్రహాన్ని ఊరేగింపు ద్వారా తీసుకువస్తున్న మహిళలు

కోదాడ: దేవీ నవరాత్రి ఉత్సవాలు సోమవారం నుంచి ప్రారంభం కానున్నాయి. ఈమేరకు మండపాల నిర్వాహకులు ఏర్పాట్లు సిద్ధం చేశారు. ఆదివారం విగ్రహ తయారీ కేంద్రాల నుంచి అమ్మవారి విగ్రహాలను ప్రత్యేక వాహనాల్లో మండపాలకు తరలించారు. మండపాల వద్ద ప్రతిరోజు రాత్రి బతుకమ్మ వేడుకలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు.

హరిద్రా కనకదుర్గాదేవిగా అమ్మవారు

హుజూర్‌నగర్ : హుజూర్‌నగర్‌లోని శ్రీ కనకదుర్గ అమ్మవారి దేవస్థానంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ఆదివారం ప్రారంభమయ్యాయి. అమ్మవారిని హరిద్రా కనకదుర్గ దేవిగా అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు.

మున్సిపాలిటీ సిబ్బందికి స్వెట్టర్లు పంపిణీ

నేరేడుచర్ల : నేరేడుచర్లకు చెందిన ప్రముఖ వ్యాపారవేత్త రావులపల్లి ప్రసాద్– అరుణ దంపతుల మనుమరాలు పుట్టిన రోజు సందర్భంగా ఆదివారం లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో మున్సిపాలిటీ సిబ్బంది 45 మందికి మున్సిపల్ కమిషనర్ యడవల్లి అశోక్‌రెడ్డి చేతుల మీదుగా స్వెట్టర్లు, దుస్తులు పంపిణీ చేశారు. క్లబ్ కోశాధికారి నాగేశ్వర్‌రావు అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కొణతం సత్యనారాయణరెడ్డి, డిస్ట్రిక్ చైర్మన్లు బట్టు మధు, చల్లా ప్రభాకర్‌రెడ్డి, యడవల్లి సత్యనారాయణరెడ్డి, సుంకరి ప్రదీప్తి, క్రాంతికుమార్, కందిబండ శ్రీనివాస్, జిలకర రామస్వామి, గుండా సత్యనారాయణ, విశ్వనాథ్, వెంకట్‌రెడ్డి, కోటేశ్వర్‌రావు, నాగార్జున, నవీన్, వెంకటేశ్వర్‌రావు, నాగమణి, సుబ్బారావు, అన్నపూర్ణ పాల్గొన్నారు.

బతుకమ్మ పాట చిత్రీకరణలో సతీష్ మ్యూజిక్ అకాడమీ బృందం

గరిడేపల్లి: సిద్దిపేట జిల్లా ములుగు మండలం కొక్కొండ గ్రామంలో నిర్వహించిన బతుకమ్మ పాట చిత్రీకరణలో గరిడేపల్లి మండల పరిధిలోని అప్పన్నపేట గ్రామానికి చెందిన సతీష్ మ్యూజిక్ అకాడమీ బృందం సభ్యులు డప్పుల దరువుతో అలరించినట్లు అకాడమీ డైరెక్టర్ అమరవరపు సతీష్ తెలిపారు. ప్రజాకవి ఎమ్మెల్సీ గోరటి వెంకన్నతో కలిసి షూటింగ్‌లో పాల్గొన్నట్లు పేర్కొన్నారు.



గోరటి వెంకన్నతో మ్యూజిక్ డప్పు కళాకారులు

కోదాడ ఎస్టీయూ మండల కమిటీ ఎన్నిక

కోదాడ: ఎస్టీయూ కోదాడ మండల కమిటీని ఆదివారం కోదాడలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కలిసె విజయసారధి, ప్రధాన కార్యదర్శిగా వెంకటేశ్వర్లు, జిల్లా కార్యవర్గ సభ్యులు తేజావత్ భాస్కర్, సింగిరికొండ ఉపేందర్‌తో పాటు మరో 25మందితో కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. కార్యక్రమంలో జిల్లా ఎస్టీయూ అధ్యక్షుడు ఓరుగంటి నాగేశ్వరరావు, కొండా వెంకయ్య, రూప్లానాయక్, రామచంద్రారెడ్డి, చంద్రశేఖర్, పవన్‌కుమార్, లిక్కి శ్రీనివాసరావు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

మఠంపల్లి మండల అధ్యక్షుడిగా కిరీటం

మఠంపల్లి: ఎస్టీయూ మఠంపల్లి మండల కమిటీ సమావేశం ఆదివారం స్థానికంగా నిర్వహించారు. ఈసందర్భంగా మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా కందుల కిరీటం, ప్రధాన కార్యదర్శిగా చీపిరి రాజేష్, జిల్లా కౌన్సిలర్‌లుగా నేలపట్ల సత్యనారాయణ, ఎన్ సైదులుతోపాటు మరో 15మందిని కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారిగా శ్రీనివాసరావు వ్యవహరించారు.

ఎస్టీయూ చిలుకూరు మండల అధ్యక్షుడిగా లింగయ్య

చిలుకూరు: ఎస్టీయూ ఉపాధ్యాయ సంఘం మండల అధ్యక్షుడిగా సురగాని లింగయ్య గౌడ్, ప్రధాన కార్యదర్శిగా పుట్టపాక నరసింహారావు నియామకమయ్యారు. ఆదివారం చిలుకూరులో నిర్వహించిన ఎస్టీయూ ఉపాధ్యాయ సంఘం మండల సమావేశంలో సంఘం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. సంఘం ఆర్థిక కార్యదర్శిగా శ్యామ్‌సుందర్‌లతో పాటు కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో సంఘం జిల్లా ఎస్టీయూ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఓరుగంటి నాగేశ్వరరావు, బంధం వెంకటేశ్వర్లు, ఎస్టీయూ ఉపాధ్యాయ సంఘం జిల్లా నాయకులు గుండు ఆదినారాయణ, మండల మాజీ అధ్యక్షుడు అంకిరెడ్డి, మండల నాయకులు కొండా ధనమూర్తి, కస్తూరి అప్పారావు, రామాంజనేయులు, వెంకటరాములు పాల్గొన్నారు.

రైతుల ఆర్థిక బలోపేతానికి కృషి



పాత వెల్లటూరు వద్ద నిర్మిస్తున్న లిఫ్ట్ ఇరిగేషన్ పనులు పరిశీలిస్తున్న మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి



గెల్లి అప్పారావు, అరుణ చిత్రపటాలకు నివాళులర్పిస్తున్న మంత్రి ఉత్తమ్

- మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

మేళ్లచెరువు : రైతులకు సాగు నీరు అందించి, వారి జీవన ప్రమాణాలు మెరుగుపరచడంతోపాటు, ఆర్థిక బలోపేతానికి కృషిచేస్తున్నట్లు రాష్ట్ర పౌరసరఫరాల శాఖ, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. చింతలపాలెం మండలంలోని పాత వెల్లటూరు వద్ద నిర్మిస్తున్న ముక్త్యాల బ్రాంచ్ కెనాల్ లిఫ్ట్ ఇరిగేషన్ పనులు, దొండపాడు వద్ద రాజీవ్‌గాంధీ లిఫ్ట్ ఇరిగేషన్ పనుల పురోగతిని ఆదివారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. పులిచింతల వెనక జలాలను నాలుగు మోటార్లతో ఎత్తిపోసి 53 వేల ఎకరాలకు సాగు నీటిని అందిస్తున్నట్లు తెలిపారు. మఠంపల్లి మండలంలో 9 గ్రామాలకు చెందిన 20,466ఎకరాలు, మేళ్లచెరువు మండలంలో 15,829 ఎకరాలు, చింతలపాలెం మండలంలో 16,705 ఎకరాలకు సాగు నీరు అందుతుందని పేర్కొన్నారు. ఈ లిఫ్ట్‌కు 195 ఎకరాల భూసేకరణ చేసి బాధిత రైతులకు రూ.56 కోట్లు చెల్లించినట్లు చెప్పారు. అనంతరం కృష్ణానది ఒడ్డున చేపలు పడుతున్న కుటుంబాల వారితో మాట్లాడి వారికి లైసెన్సు, సొసైటీ ఏర్పాటు చేయాలని మత్స్యశాఖ కమిషనర్‌తో ఫోన్‌లో తెలిపారు. అనంతరం దొండపాడు పరిధిలోని రాజీవ్‌గాంధీ లిఫ్ట్ ఇరిగేషన్ పనులు పరిశీలించారు. మిగిలిన భూసేకరణను వేగవంతం చేయాలని అందుకు రైతులు సహకరించాలన్నారు. రూ.394 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టిన ఈ లిఫ్ట్‌తో 14,100 ఎకరాలకు సాగు నీరు అందుతుందన్నారు. మంత్రి వెంట ఇరిగేషన్ ఈఎన్‌సీ రమేష్‌బాబు, ఎస్ఈ నాగభూషణం, ఆర్డీఓ శ్రీనివాసులు, ఈఈ సత్యనారాయణ తదితరులున్నారు.

గెల్లి అప్పారావు, అరుణకు నివాళి

హుజూర్‌నగర్ : హుజూర్‌నగర్‌లో ఇటీవల మూడు రోజుల వ్యవధిలో రైస్ మిల్లర్స్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు గెల్లి అప్పారావు, ఆయన భార్య గెల్లి అరుణ దంపతులు మృతిచెందారు. వారి కుటుంబ సభ్యులు జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యదర్శి గెల్లి రవి, మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ గెల్లి అర్చనను ఆదివారం మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పరామర్శించారు. అప్పారావు, అరుణ దంపతుల చిత్రపటాలకు నివాళులర్పించారు. గెల్లి అప్పారావుతో ఉన్న సాన్నిహిత్యాన్ని మంత్రి ఉత్తమ్ గుర్తుచేసుకున్నారు.

50ఫీట్ల రోడ్డును మెరుగుపరచాలని వినతి



మున్సిపల్ కమిషనర్ యడవల్లి అశోక్‌రెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న స్థానికులు

నేరేడుచర్ల : నేరేడుచర్ల మున్సిపాలిటీలోని విద్యానగర్‌లో గల 50 ఫీట్ల రోడ్డును మెరుగుపరచాలని కోరుతూ 50 ఫీట్ల రోడ్డు పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో ఆదివారం మున్సిపల్ కమిషనర్ యడవల్లి అశోక్‌రెడ్డికి వినతి పత్రం అందజేశారు. శ్రీసరస్వతి శిశు మందిర్ వద్ద యథావిధిగా 50 ఫీట్ల వరకు వెడల్పు ఉండేలా నిర్మాణం చేస్తూ విద్యానగర్ బీటీ రోడ్డుకు అనుసంధానం చేయాలని, తుర్పు వైపు ఆర్‌త్రి కెనాల్ మీదుగా జాతీయ రహదారి 163కి అనుసంధానం చేయాలన్నారు. వినతిపత్రం అందించిన వారిలో పరిరక్షణ సమితి సభ్యులు బెల్లంకొండ శేఖర్, మల్లికంటి సత్యనారాయణ, ఇంజమూరి రాజేష్, వెంకన్న, శ్రీనివాస్,, సీతారాంరెడ్డి, సత్యనారాయణ, మధు, ఆనంద్, రవి తదిరులున్నారు.

ఇరుకు వంతెనలతో ఇబ్బందులు



ముక్త్యాల కాలువపై ఉన్న సింగిల్ లైన్ వంతెన



బేతవోలులోని వీర్లదేవి చెరువు వద్ద వంతెన

- డబుల్ లైన్‌గా మార్చకుండా వదిలేసిన ముక్త్యాల, వీర్లదేవి చెరువు వంతెనలు
- ప్రత్యేక నిధులు మంజూరు చేసి నిర్మించాలని కోరుతున్న వాహనదారులు

చిలుకూరు: మండల పరిధిలోని బేతవోలు రోడ్డులో గల ముక్త్యాల కాలువపై ఉన్న వంతెన, బేతవోలు వీర్లదేవి చెరువు వద్ద గల వంతెన డబుల్ లైన్‌గా మార్చకుండా వదిలేశారు. బేతవోలు డబుల్ లైన్ రోడ్డు విస్తరణ పనులకు ఆర్అండ్‌బీ నిధుల నుంచి రూ.16 కోట్లు మంజూరు కావడంతో రోడ్డు పనులు పూర్తయ్యాయి. కానీ వంతెనలు మాత్రం నిర్మించలేదు. దీంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. వంతెనకు ఇరు పక్కలా రోడ్డు విస్తరణ పూర్తి కావడంతో వాహనాలు వేగంగా వచ్చి ఇరుకు వంతెన దగ్గర ఒక్కసారిగా ఆగాల్సి వస్తోంది. దీంతో ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. అంతేకాక వీర్లదేవి చెరువు వద్ద వంతెన వద్ద చెరువు నీళ్లు ఉధృతంగా వచ్చిన ప్రతిసారి నీళ్లు రోడ్డుపై ప్రవహిస్తుండడంతో రాకపోకలు నిలిచిపోతున్నాయి. రోడ్డు విస్తరణ పనుల్లో వంతెనల నిర్మాణ పనులు లేవని, వాటికి ప్రత్యేకంగా నిధులు మంజూరైతే వంతెనల పనులు చేయాల్సి ఉంటుందని ఆర్అండ్‌బీ అధికారులు పేర్కొంటున్నారు. అధికారులు స్పందించి బేతవోలు రోడ్డులోని రెండు వంతెనలు పూర్తి చేసి ఇబ్బందులు తొలగించాలని గ్రామస్తులు కోరుతున్నారు.